క్లుప్తంగా

డ్రెయినేజీ పనుల పరిశీలన

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మార్గ్ రోడ్ నెంబర్–7 ప్రాంతంలో డ్రెయినేజీ నిర్మిస్తున్నారు. సోమవారం మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ పనులు పరిశీలించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా పనులు చేపట్టాల ని సిబ్బందికి సూచించారు.

ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ

ఖానాపూర్: ఎండలు పెరుగుతున్నందున మండలంలోని పాతఎల్లాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం ఎంఎల్‌హెచ్‌పీ రాణి విద్యార్థులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేశారు. నీళ్లలో ఓఆర్ఎస్ పౌడర్ కలిపి తాగితే వడదెబ్బ బారిన పడకుండా ఉంటా మని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, సిబ్బంది కిషన్, స్వప్న, సంధ్య తదితరులు ఉన్నారు.

పేద కుటుంబానికి సాయం

సాక్షి స్పందన

ఖానాపూర్: పట్టణంలోని శాంతినగర్ ఎస్సీ కాలనీలోని పేదకుటుంబం దీనావస్థతో మామిడితోటలో కొన్నేళ్లుగా ని వాసం ఉంటోంది. ఈవిషయమై గత నెల 26న సాక్షిలో 'ఆపన్నహస్తం కోసం ఎదురుచూపు' శీర్షికన ప్రచురితమైన కథనానికి ఖానాపూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1999–2000లో పదో తరగతి చదివిన విద్యార్థులు స్పందించారు. బాధిత కుటుంబం ఇంటికి వెళ్లి రూ.ఐదు వేలను సాయంగా అందజేశారు.

విద్యుత్ కోతలపై నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

కడెం: అప్రకటిత విద్యుత్ కోతలు నిలిపివేయాలంటూ సోమవారం మండలంలోని లింగాపూర్‌లో గ్రా మస్తులు నిరసన వ్యక్తం చే శారు. వారం రోజులుగా పగలు, రాత్రుళ్లు గంటల తరబడి విద్యుత్ సరఫరా నిలిపివేస్తుండటంతో ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. సమస్యను పరిష్కరించకుంటే సబ్‌స్టేషన్‌ను ము ట్టడిస్తామని హెచ్చరించారు. రాజేశ్వర్, నరేశ్, మనోజ్, లక్ష్మణ్, స్వామి, రాజేందర్, రమేశ్, శంతన్, శేఖర్, సుబ్బు, శివ, ధనుశ్ తదితరులు ఉన్నారు.

నర్సరీ పరిశీలన

తానూరు: మండలంలోని హంగిర్గా గ్రామంలో సోమవారం నర్సరీని ఈజీఎస్ ఏపీవో గంగాధర్ పరిశీలించారు. మొలకలు ఎండిపోకుండా నీటిని అందించాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను పరిశీలించారు. ఎండల నేపథ్యంలో కూలీలు ఉదయమే పనులకు వచ్చి.. త్వరగా పూర్తి చేసుకొని ఇళ్లకు వెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది తదితరులు ఉన్నారు.

సమావేశం వాయిదా



మాట్లాడుతున్న ఎంపీడీవో రమేశ్

దస్తురాబాద్: మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించాల్సిన మండల సర్వసభ్య సమావేశం కోరం లేక వాయిదా వేసినట్లు ఎంపీడీవో రమేశ్ తెలిపారు. సర్వసభ్య సమావేశం తిరిగి నిర్వహించే తేదీని త్వరలో ప్రకటిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కిషన్, ఎంపీవో అనిల్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత శాఖల అధికా రులు పాల్గొన్నారు.

'ఉపాధి' పనులు పరిశీలన

సారంగపూర్: మండలంలోని వంజర్ గ్రామంలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను సోమవారం జెడ్పీటీసీ పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి పరిశీలించారు. ఈసందర్భంగా కూలీలతో మాట్లాడారు. ఎండల నేపథ్యంలో వ డదెబ్బ బారిన పడకుండా ఓఆర్ఎస్ ప్యా కెట్లు వెంట తీసుకెళ్లాలని కూలీలకు సూచించారు. పనులకు ఉదయం త్వరగా వెళ్లి ఎండ తీవ్రత పెరగకముందే ఇళ్లకు చేరుకోవాలని వివరించారు. వారి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దశరథ రాజేశ్వర్ తదితరులు ఉన్నారు.

వృథాగా 'భగీరథ' జలం



ట్యాంక్ వద్ద వృథాగా పోతున్న నీరు

తానూరు: భైంసా నుంచి తానూరు మండలంలోని ఆయా గ్రామాలకు మిషన్ భగీరథ నీటిని సరఫరా చేసే ప్రధాన పైప్‌లైన్‌కు సోమవారం బోరిగాం బాలాజీగుట్ట సమీపంలో ట్యాంక్ వద్ద లీకేజీ ఏర్పడింది. దీంతో తాగు నీరంతా వృథాగా పోతుంది. అధికారులు స్పందించి పైపులైన్ లీకేజీకి మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ట్రాఫిక్ జామ్ కావడంతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు



రోడ్డుపైనే చిరు వ్యాపారుల విక్రయాలు



షెడ్లను తీసుకొని తాళాలు వేసుకున్న హోల్‌సేల్ వ్యాపారులు



ఇటు వృథ.. అటు వృథా

జిల్లా కేంద్రంలోని గాంధీ మార్కెట్‌లో చిరువ్యాపారులు కూరగాయలు అమ్ముకునేందుకు మున్సిపల్‌శాఖ ఆధ్వర్యంలో రూ.లక్షలు వెచ్చించి షెడ్లు నిర్మించారు. కానీ కొందరు హోల్‌సేల్ వ్యాపారులు(దళారులు).. అధికారులతో కుమ్మక్కై ఈ షెడ్లను హస్తగతం చేసుకున్నారు. దీంతో స్థలం దొరకక చిరువ్యాపారులు ఇబ్బందులు పడుతూ రోడ్డు మీదనే కూరగాయలు, పండ్లు, ఇతర సామగ్రి విక్రయిస్తున్నారు. దీంతో మార్కెట్ ప్రాంతంలో ట్రాఫిక్ జామ్ నెలకొని జనం అవస్థలు పడుతున్నారు. సంబంధితశాఖ అధికారులు స్పందించి చిరువ్యాపారులకు షెడ్లు కేటాయించి.. ఇబ్బందుల్లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు. - సాక్షి ఫొటోగ్రాఫర్, నిర్మల్

వసతుల కల్పనకే 'అమ్మ' కమిటీలు

లోకేశ్వరం: ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేసిందని ఎంపీడీవో సోలమాన్‌రాజ్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని రైతువేదికలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులకు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీడీవో మాట్లాడారు. ప్రభుత్వ నిధులతో పాఠశాలల్లో తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యం కల్పించి మరమ్మతులు చేయించాలని సూచించారు. మండలంలోని మన్మద్ కాంప్లెక్స్ పరిధిలోని 12 పాఠశాలలు, లోకేశ్వరం కాంప్లెక్స్ పరిధిలో 12 పాఠశాలలు, కన్కపూర్ కాంప్లెక్స్ పాఠశాల పరిధిలోని 11 పాఠశాలల మరమ్మతుల కోసం రూ.1.19 కోట్లు మంజూరైనట్లు పేర్కొన్నారు. ఎంఈవో చంద్రకాంత్, ఏపీఎం మల్లేశ్, కాంప్లెక్స్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సుధార్‌సింగ్, ప్రభాకర్, మండల సమాఖ్య కమిటీ సభ్యులు ఉన్నారు.



లోకేశ్వరంలో మాట్లాడుతున్న ఎంపీడీవో సోలమాన్



సోన్‌లో మాట్లాడుతున్న జేఈ గురునాథం



కడెంలో మాట్లాడుతున్న ఎంఈవో మధుసూదన్

సోన్: మండలకేంద్రంలోని పంచాయతీ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీడీఓ సురేశ్ ఆధ్వర్యంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల నిర్వహణ, మరమ్మతులకు సంబంధించిన అంచనాలను తయారు చేయాలని అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులకు సూచించారు. జేఈ గురునాథం, ఏపీఎం గంగామణి, ప్రధానోపాధ్యాయులు, సీసీ, ఎంఎస్, వీవో సభ్యులు తదితరులు ఉన్నారు.

ఖానాపూర్: పాఠశాలల్లో వసతుల కల్పనకు ప్రభుత్వం అనుమతిచ్చిందని మండల ప్రత్యేకాధికారి బాబురావు తెలిపారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ సభ్యులకు నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఎంపీడీవో సునీత, ఎంపీవో చంద్రశేఖర్, పీఆర్ ఏఈ అన్వర్, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు, హెచ్‌ఎంలు తదితరులు ఉన్నారు.

కడెం: ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో అమ్మ ఆదర్శ కమిటీల సమావేశం నిర్వహించినట్లు ఎంఈవో మధుసూధన్ పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం, విద్యుదీకరణ, మరమ్మతులకు సంబంధించి ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చినట్లు తెలిపారు. ముఖ్య అతిథిగా హాజరైన డీఆర్డీవో విజయలక్ష్మీ, అమ్మ ఆదర్శ కమిటీల చైర్మన్లకు పలు సూచనలు చేశారు.

ముధోల్: ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో అమ్మ ఆదర్శ కమిటీల సభ్యులకు పలు అంశాలపై ఎంపీడీవో రాములు అవగాహన కల్పించారు. పాఠశాలల పునఃప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎంఈవో మైసాజీ, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

పరిమళించిన మానవత్వం

- స్పందించిన దాతలు.. కదిలిన యంత్రాంగం
- తొలిరోజు బాధిత కుటుంబానికి రూ.24,150 సాయం అందజేత

సాక్షి స్పందన

ఖానాపూర్: పట్టణంలోని శాంతినగర్ కాలనీకి చెందిన ఎనగందుల శ్రీనివాస్ అనారోగ్యంతో మంచం పట్టిన విషయమై ఈనెల 8న సాక్షిలో 'ఆపన్నహస్తం కోసం ఎదురుచూపు' శీర్షికన ప్రచురితమైన కథనానికి దాతలు, అధికారులు స్పందించారు. పెంబి పీహెచ్‌సీ వైద్యాధికారి శివకుమార్, ఖానాపూర్ ప్రభుత్వ ఆస్పత్రి టీబీ ఎస్‌టీఎస్ వేణుగోపాల్, హెచ్‌ఈవో రాజు, ఏఎన్‌ఎం ఉమారాణి, హెల్త్ అసిస్టెంట్ నారాయణ బాధితుడి ఇంటికి వెళ్లి మందులు అందించారు. మెరుగైన చికిత్స కోసం ఆ ది లాబాద్ రిమ్స్ లేదా నిర్మల్ మెడికల్ కాలేజీకి రెఫర్ చేస్తామని వారు పేర్కొన్నారు. ప్రభుత్వ పరంగా రూ.ఆరు వేలు సాయం అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.



రూ.10వేలు అందిస్తున్న ఎస్సెస్సీ బ్యాచ్ మిత్రులు

దాతల అండ..

పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1999–2000లో పదోతరగతి బ్యాచ్ విద్యార్థులు రూ.10వేలను ఆర్థికసాయంగా బాధిత కుటుంబానికి అందజేశారు. ఫోన్ పే ద్వారా నవీన్, రాజ్‌కుమార్, శ్రీనివాస్, అభి, కొప్పుల వినోద్, బొగ్గుల నర్సయ్య, ఇరవేని సురేశ్, కరిపె రాజు, దాదె మురళి, జల్లెల స్వామి, అరవింద్ తదితరులు రూ.500 చొప్పున.. సింహరాజుల రాజేశ్వర్, మై లారం శ్రీకాంత్, జమీల్‌బాయ్, ఉల్వకాని ధర్మరా జు తదితరులు రూ.వెయ్యి చొప్పున పంపించారు. పలువురు రూ.300, రూ.200, రూ.100 చొప్పున మరో రూ.14,150 ఫోన్ పే ద్వారా సాయం అందించారు.

సీటు కేటాయించకపోవడంపై నిరసన

నిర్మల్‌చైన్‌గేట్: లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణలో ఎంపీ సీట్లు కేటాయించకుండా కాంగ్రెస్ పార్టీ మాదిగలకు అన్యాయం చేసిందని ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి శనిగారపు రవి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మాదిగ జాతి ద్రోహులని పేర్కొన్నారు. దళితుల్లో 75 శాతం ఉన్న మాదిగలకు ఒక్క సీటు కూడా కాంగ్రెస్ కేటాయించకపోవడాన్ని నిరసిస్తూ ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ఎదుట రేవంత్ రెడ్డి, మల్లికార్జున్‌ఖర్గే దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు 10 రోజులపాటు నిరసనలు చేపడతామని పేర్కొన్నారు. ఎంఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి కులగని రాజు, ఎమ్మార్పీఎస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు సునీత, నిర్మల్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, సారంగపూర్, సోన్ మండలాల అధ్యక్షులు శ్రీనివాస్, తొండకూరు సాయన్న, మల్లయ్య, గంగన్న పాల్గొన్నారు.



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నేతలు

నేడు ఉగాది ఉత్సవం

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని ఆర్‌కే కన్వెన్షన్ హాల్లో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఈనెల 9న ఉగాది ఉత్సవం నిర్వహిస్తున్నట్లు నిర్మల్ నగర సంఘచలక్ డాక్టర్ తుమ్మల ప్రమోద్ చంద్రా రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 5:30 గంటలకు నిర్వహించే కార్యక్రమానికి వక్తగా ఇందూరు విభాగ్ ప్రచారక్ ఎస్.వి శివకుమార్, ముఖ్య అతిథిగా రిటైర్డ్ ఎంఈవో మోహన్‌రెడ్డి హాజరవుతారని పేర్కొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి టోల్‌ఫ్రీ నంబర్

ఖానాపూర్: పట్టణంలోని మున్సిపల్ పరిధిలో తాగునీటి ఎద్దడి నివారణకు టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేశామని కమిషనర్ మనోహర్ ఓ ప్రకటనలో తెలిపారు. తాగునీటి సమస్యలు ఉన్నవారు 96666 06307 నెంబర్‌లో సంప్రదించాలని సూచించారు. వేసవి నేపథ్యంలో తగిన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

నిర్మల్‌కు తరలిన కాంగ్రెస్ కార్యకర్తలు

భైంసాటౌన్: జిల్లాకేంద్రంలోని రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో సోమవారం నిర్వహించిన బూత్ కమిటీ సమావేశానికి ముధోల్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. నియోజకవర్గ ఇన్‌చార్జి బి.నారాయణ్‌రావుపటేల్ ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక వాహనాల్లో సమావేశానికి వెళ్లారు.

చెరువులో పూడిక తొలగించాలని వినతి

సారంగపూర్: మండలంలోని అడెల్లి శివారులో ఉన్న జలగలకుంటలో పూడిక తొలగించాలని కోరుతూ సోమవారం మత్స్యకారులు నీటిపారుదల శాఖ ఏఈ మధుపాల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా మత్స్యకారులు గణేశ్, శంకర్ మాట్లాడుతూ కొన్నేళ్లుగా చెరువులో పూడిక తొలగించకపోవడంతో నీటి నిల్వ సామర్థ్యం తగ్గిందన్నారు. దీంతో పెంచుతున్న చేపలు మృతి చెంది తాము ఆర్థికంగా నష్టపోతున్నామని వాపోయారు. ఈఈతోపాటు ఉన్నతాధికారులకు సమస్య వివరించి న్యాయం చేయాలని ఏఈని కోరారు. వారి వెంట పలువురు మత్స్యకారులు ఉన్నారు.

రాంజీ గోండు త్యాగాలను పుస్తకాల్లో చేర్చాలి

నిర్మల్‌టౌన్: దేశ స్వాతంత్య్రం కోసం 1857 ప్రథమ సంగ్రామంలోనే పాల్గొన్న గొప్ప చరిత్ర నిర్మల్ ప్రాంతానికి ఉందని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ శశి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఏబీవీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. దేశం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన అడవి బిడ్డల గురించి చరిత్రలో ఎక్కడా రాయలేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాంజీతో సహా వెయ్యి మంది వీరుల పోరాటం, త్యాగాలను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. వారి పేరిట నిర్మల్‌లో మ్యూజియం ఏర్పాటు చేయాలని కోరారు. సమావేశంలో సాయి చరణ్, శశాంక్, శ్రీనిత్, మున్నా, జశ్వంత్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

వేధిస్తే పోలీసులకు ఫిర్యాదు చేయండి

నిర్మల్‌టౌన్: వేధింపులకు గురి చేస్తే విద్యార్థినులు ఆందోళన చెందకుండా వెంటనే డయల్ 100కు ఫిర్యాదు చేయాలని షీటీం పోలీసులు పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సోఫీనగర్ గురుకుల పాఠశాల విద్యార్థులకు షీటీం బృందం ఆధ్వర్యంలో పలు అంశాలపై అవగాహన కల్పించారు. 100కు డయల్, సీసీ కెమెరాలతో లాభాలు, బాల్యవివాహాలు, బాలకార్మికవ్యవస్థ, కమ్యూనిటీ పోలీసింగ్, మానవ అక్రమ రవాణా, మద్యపాన నిషేధం, ఆన్‌లైన్ మోసాలు, గంజాయి నిర్మూలన, డ్రగ్స్ నిషేధం, టోల్ ఫ్రీ నెంబర్ 1930 గురించి వివరించారు. ఆపదలో షీ టీం ఎమర్జెన్సీ నెంబర్ 8712659550కు ఫోన్ చేయాలని సూచించారు. రమాదేవి, రాధిక, ఉపాధ్యాయులు ఉన్నారు.



విద్యార్థులతో షీ టీం పోలీసులు

నిబంధనలకు విరుద్ధంగా తరగతులు..!

- అడ్డుకున్న ఏబీవీపీ నాయకులు

భైంసాటౌన్: పట్టణంలోని నారాయణ పాఠశాలలో నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నిర్వహిస్తున్నారని ఏబీవీపీ నాయకులు ఆరోపించారు. ఈమేరకు సోమవారం పాఠశాలకు చేరుకొని తరగతులను అడ్డుకున్నారు. ఇందూర్ విభాగ్ ఎస్ఎఫ్‌డీ కార్యదర్శి గంగప్రసాద్ మాట్లాడుతూ వేసవి నేపథ్యంలో విద్యాశాఖ ఒంటిపూట బడులు నిర్వహించాలనే నిబంధన ఉన్నా.. స్థానిక నారాయణ పాఠశాలలో తొమ్మిదో తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం అదనపు తరగతులు నిర్వహిస్తూ పదో తరగతి సిలబస్ బోధిస్తున్నారని పేర్కొన్నారు. ఈ విషయమై ఎంఈవో సుభాశ్‌కు సమాచారమివ్వగా ఆయన వచ్చి వారితో మాట్లాడారు. నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నిర్వహిస్తున్నట్లు గుర్తించామని.. చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రైవేట్ పాఠశాలలు ఒంటిపూట బడులు నిర్వహించకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏబీవీపీ నాయకులు ఆకాశ్, చంద్రకాంత్ ఉన్నారు.

పారిశుధ్య పనులు పరిశీలన

ఖానాపూర్: రంజాన్ పండుగను పురస్కరించుకుని పట్టణంలోని ఖబ్రస్థాన్‌తోపాటు ఈద్గాలో మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యం ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు చేపట్టారు. ఈసందర్భంగా ఖబ్రస్థాన్ ఆవరణలో సిబ్బంది పిచ్చిమొక్కలను తీసివేయించి పరిసరాలను శుభ్రం చేయించారు. కౌన్సిలర్లు, నాయకులు తొంటి శ్రీనివాస్, షబ్బీర్‌పాషా, నిమ్మల రమేశ్, సలీంఖాన్, షౌకత్‌పాషా, అయూబ్, షకీల్, జియా, అమీర్ ఉన్నారు.



ఏర్పాట్లు పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ సత్యం

పాఠశాలల్లో ముందస్తు ఉగాది వేడుకలు



లక్ష్మణచాంద: వడ్యాల్ ఉన్నత పాఠశాలలో..



సోన్: కద్తాల్ పాఠశాలలో..



భైంసాటౌన్‌: పచ్చడి అందిస్తున్న ఆచార్యులు

లక్ష్మణచాంద: మండలంలోని వడ్యాల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం ముందస్తు ఉగాది వేడుకలు నిర్వహించారు. షడ్రుచులు కలిగిన పచ్చడిని తయారు చేసి విద్యార్థులకు పంపిణీ చేశారు. విద్యార్థులకు రామాయణంపై క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు కిషన్, సబిత, రాణి, లావణ్య, సీఆర్పీ సుధాకర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సోన్: మండలంలోని కద్తాల్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఉగాది వేడుకలు నిర్వహించారు. ఉగాది పచ్చడి తయారు చేసి పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భైంసా: బాసరలోని హంసవాయిని పాఠశాలలో ముందస్తు ఉగాది వేడుకలు నిర్వహించారు. ముగ్గులు వేసి మామిడి తోరణాలు కట్టి ఆవరణను సుందరంగా అలంకరించారు.

కుంటాల: స్థానిక శాంతినికేతన్ పాఠశాలలో ఉగాది సంబురాలు జరుపుకొన్నారు. ప్రిన్సిపాల్ సంతోష్, కరస్పాండెంట్ ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

ముధోల్: మండల కేంద్రంలోని రబీంద్ర ఉన్నత పాఠశాలలో ఉగాది పండుగ నిర్వహించారు. ప్రిన్సిపాల్ సాయినాథ్ ఉగాది పచ్చడిని తయారు చేసి విద్యార్థులకు అందజేశారు. కరస్పాండెంట్ రాజేందర్, డైరెక్టర్, చైర్మన్ భీంరావు, డైరెక్టర్ పోతన్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భైంసాటౌన్: పట్టణంలోని పలు ప్రైవేట్ పాఠశాలల్లో ఉగాది వేడుకలు నిర్వహించారు. గుజిరిగల్లి శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో ఉపాధ్యాయులు ఉగాది పచ్చడి తయారు చేసి విద్యార్థులకు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు శ్రీరాముల గంగాధర్, ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

పశువుల నీటి తొట్టిలు ఏర్పాటు

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలో మూగజీవాల దాహార్తి తీర్చేందుకు నిర్మల్ మున్సిపల్ కార్యాలయం అధికారులు ముందుకొచ్చారు. రోజురోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో పట్టణంలో సంచరించే పశువులకు తాగునీటికి ఇబ్బందులు రాకుండా నీటి తొట్టిలను ఏర్పాటు చేయనున్నట్లు పలువురు సిబ్బంది పేర్కొన్నారు.

తాగునీటికి ఇబ్బందులు రానీయొద్దు

దస్తురాబాద్: గ్రామాల్లో తాగునీటికి ఇబ్బందులు రాకుండా పంచాయతీ కార్యదర్శులు చొరవ తీసుకోవాలని ఎంపీవో అనిల్ సూచించారు. సోమవారం మండలంలోని బుట్టాపూర్ పంచాయతీ పరిధిలోని చెన్నూర్‌లో నీటి ట్యాంక్ సమీపంలో చేపట్టిన పనులను ఆయన పరిశీలించి మాట్లాడారు. వారి వెంట పంచాయతీ కార్యదర్శి మల్లేశ్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

కుట్టుశిక్షణ ప్రారంభం

ఖానాపూర్: మండలంలోని సత్తనపల్లి గ్రామంలోని సేవానాయక్ తండాలో నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో సోమవారం కుట్టుశిక్షణ ప్రారంభించారు. శిక్షణ పూర్తి చేసుకుని ఆర్థిక స్వావలంబన సాధించాలని జిల్లా మేనేజర్ ఆర్తిచవాన్ అన్నారు. కార్యక్రమంలో బ్లాక్ మేనేజర్ మాలావత్ గణేశ్ తదితరులు ఉన్నారు.

మానవత్వం చాటుకున్న స్థానికులు

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని బుధవార్ పేట్ చౌరస్తాలో సమీపంలోని డ్రైనేజీలో సోమవారం ఆవు దూడ పడిపోయింది. అటువైపుగా వెళ్తున్న స్థానికులు దూడను డ్రైనేజీలో చూసి అందులో నుంచి బయటకు తీశారు. ప్రయాణికులు అందులో పడిపోకుండా చర్యలు తీసుకోవాలని పలువురు అధికారులను కోరారు.

మహనీయుల సేవలు మరువలేనివి

కుంటాల: దేశం కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయుల సేవలు మరువలేనివని ప్రిన్సిపాల్ సంతోష్, డైరెక్టర్ ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని శాంతినికేతన్ పాఠశాలలో మంగళ్‌పాండే, బంకించంద్ర ఛటర్జీల వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రాడ్యుయేషన్ డే

ఖానాపూర్: పట్టణంలోని అంబేద్కర్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఐదేళ్లు నిండిన ఐదుగురు చిన్నారులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు సిద్ధంగా ఉన్నట్లు అంగన్‌వాడీ టీచర్ సరళ తెలిపారు.



కుంటాల: చిన్నారులతో సూపర్‌వైజర్

కుంటాల: మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం చిన్నారులకు ప్రేమపూర్వక వీడ్కోలు పలికారు. కేంద్రం నుంచి వెళ్తున్న పిల్లలకు ప్రగతి నివేదికలు, టోపీలను అందజేశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీ విశారద, టీచర్లు రాణి, గుణసుందరి, పోషకులు పాల్గొన్నారు.